నూరుపూలు వికసించనీ
వేయి ఆలోచనలు సంఘర్షించనీ

**Probings in the Political Economy of AGRARIAN CLASSES AND CONFLICTS**

సహచరులు

పతంజలిభాష్యం

సృజన సంపాదకీయాలు

అభివృద్ధి వెలుగునీడలు

కఠోరసత్యాలు

PERSPECTIVES

పర్‌స్పెక్టివ్స్
సామాజిక శాస్త్రం/సాహిత్యం
హైదరాబాద్

# పర్‌స్పెక్టివ్స్ ఎందుకోసం

మానవజాతి భవిష్యత్తును గురించి ఇవ్వాళ చాలా చర్చ జరుగుతూ వుంది. ఏ రకమయిన అసమానతగానీ, అణచివేతగానీ లేని సమాజం కావాలని అభ్యుదయవాదులందరూ కోరుకుంటారు. కానీ ఆ సమాజ స్వరూప స్వభావాలను గురించి ఏకాభిప్రాయం మట్టుకు అభ్యుదయ వాదులలో సర్వత్రా లేదు. మార్క్స్ రచనలతో ఒక ప్రామాణికమయిన రూపం తీసుకున్న చర్చ ఈనాటికీ ముగియలేదు. అణచివేతలోనూ అసమానతలోనూ కొత్త కోణాలను చరిత్ర ముందుకు తెచ్చేకొద్దీ చర్చ మరింత వాడిగా సాగుతూ వుంది. మరింత జటిలం అవుతూవుంది. కొత్త కోణాలలో కొన్ని నిజానికి చాలా పాతవే కావడంతో వాటిని ఇన్నాళ్ళూ ఎందుకు చూడలేకపోయామన్న విమర్శ చర్చకు కొంత వేడినికూడ చేరుస్తూ వుంది.

ఈ చర్చలో అనేక రకాల దృక్పథాలు గల వ్యక్తులు పాల్గొంటున్నారు. అనేక వుద్యమాలు పాల్గొంటున్నాయి. అసమానతకూ, అణచివేతకూ కొత్త కోణాలను ఆవిష్కరించేవారు, ఇప్పటికి వున్న విప్లవ సిద్ధాంతాలు వాటిని ఆకళింపు చేసుకోలేవనే వారు, అసలు కొత్త కోణాల ఆవిష్కరణే నిరుపయోగమయిన ప్రయాస అనుకునేవారు, ఇప్పటికి వున్న సిద్ధాంతాలే సామాజిక జీవితంలోని అన్ని పార్శ్వాలనూ అవగాహన చేసుకోగలవనుకునేవారు, అసలు 'సిద్ధాంతం' 'నిర్మాణం' అనేవే మానవజాతి వికాసానికి అవరోధం అనుకునేవారు, అభ్యుదయంకోసం ఇప్పటిదాకా జరిగిన ప్రయత్నమంతా వృధా అనుకునేవారు, దాని మంచి చెడుల నుండి గుణపాఠాలు తీసుకోగలమనుకునేవారు, రాజకీయ ఆచరణలో నిమగ్నం అయినవారు, ఆచరణతో నిమిత్తం లేనివారు, ఇంకా అనేకులు ఇవ్వాళ మానవ భవితవ్యాన్ని గురించిన ఈ చర్చలో పాల్గొంటున్నారు.

ఈ చర్చకు సంబంధించి 'పర్‌స్పెక్టివ్స్'కు ఒక దృక్పథం వుంది. మానవ సమాజం గురించీ దాని భవిష్యత్తు గురించీ బుద్ధుడి నుండి ఈనాటిదాకా అనేకులు ఊహలు చేశారు, సిద్ధాంతాలు చేశారు. ఎవ్వరూ కాదనలేని ఆదర్శాలు మన ముందుంచారు. ఆ ఆదర్శాలను సాధించే మార్గాలను ప్రతిపాదించారు. ఈ అన్వేషణకు శాస్త్రీయ

ప్రాతిపదిక కల్పించి నేలమీద నిలబెట్టింది మార్క్సిజం. మార్క్స్ రచనలు చేయడం మొదలుపెట్టిన తరువాత చర్చ యావత్తూ ఆయన ప్రతిపాదించిన అధ్యయన చట్రంచుట్టూ పరిభ్రమిస్తూ వుంది. అంగీకరించేవాళ్లూ, నవరించేవాళ్లూ, తిరస్కరించేవాళ్ళూ అందరూ దానినే ప్రమాణంగా స్వీకరించారు. ఇవ్వాళ తూర్పు యూరప్, సోవియట్ రష్యా, చైనా దేశాలలో వస్తున్న మార్పుల ఫలితంగా చెలరేగుతూన్న చర్చ స్వభావంకూడ ఇందుకు భిన్నంగాలేదు. ఇక మీదట ఉండబోతుందని మేము అనుకోవడంలేదు.

ఈ చర్చలో అన్ని కోణాలకూ అన్ని పోకడలకూ వేదిక కల్పించాలని 'పర్‌స్పెక్టివ్స్' భావిస్తూ వుంది. అణచివేతనూ, అసమానతనూ వ్యతిరేకించేది ఏదయినా ప్రజాస్వామిక దృక్పథమే. మౌలికంగా అభ్యుదయ దృక్పథమే. ఆపైన ఎన్ని తేడాలున్నా వినదగినదే, చర్చించదగినదే, అధ్యయనం చేయదగినదే. 'నూరు పూలు వికసించనీ, వేయి ఆలోచనలు సంఘర్షించనీ' అని మావో ఒక చారిత్రక సందర్భంలో ఇచ్చిన పిలుపునకు ఈ నిర్దిష్టమయిన అర్థంలో సార్వత్రిక ప్రాతిపదిక ఉందని 'పర్‌స్పెక్టివ్స్' భావిస్తూ వుంది. ఆ అవగాహనతో ప్రచురణలు చేపడుతుంది ప్రజాస్వామిక స్వభావం కలిగిన సమర్థవంతమయిన రచనలను - ఎక్కువగా తెలుగులో, అయితే ఇంగ్లీష్‌లోకూడ ప్రచురించడం ద్వారా కొనసాగుతున్న 'గ్రేట్ డిబేట్'కు దోహదం చేయాలని మా సంకల్పం.

పర్‌స్పెక్టివ్స్,
జనవరి, 1991

మనవి : సామాజిక ప్రయోజనంగల సాహిత్యాన్నే కాక, సామాజిక సంబంధాల విశ్లేషణను కూడా అందించేందుకు మేం చేస్తున్న ప్రయత్నాలకు మీ ఆదరాభిమానాల్నే కాదు, మీ అభిప్రాయాల్ని కూడా తెలియచేయాల్సిందిగా కోరుతున్నాం.

— పర్‌స్పెక్టివ్స్


వివరాలకు :

పర్‌స్పెక్టివ్స్,
6-3-252, శిల్ప అపార్ట్‌మెంట్స్,
ఎర్రమంజిల్ కాలనీ, సోమాజీగూడా, హైదరాబాద్.




## అభివృద్ధి వెలుగునీడలు


ఆర్. ఎస్. రావు

'అభివృద్ధి' అనే దానిని ప్రశ్నించడం మనం ఇప్పటిదాకా నేర్చుకోలేదు. ప్రాజెక్టులు, ఫ్యాక్టరీలు, రసాయనిక ఎరువులు, కార్లు, ఇవన్నీ 'అభివృద్ధి'ని సూచిస్తాయని అనుకుంటూ వచ్చాము. అది 'దేశ' అభివృద్ధి అనీ దేశంలో అందరికీ చెందుతుందనీ అనుకుంటూ వచ్చాము. కొన్నాళ్ళు ఈ అభివృద్ధి ఇట్లాగే కొనసాగితే కొన్నాళ్ళకు మనమూ అమెరికా రష్యాదేశాలంత అభివృద్ధి చెందిపోతామనీ అప్పుడు అంతా సుఖంగా ఉంటారనీ అనుకున్నాం.

నలభై ఏళ్ళ 'అభివృద్ధి' తరువాత ఇవ్వాళ ఈ అభిప్రాయాలను ప్రశ్నించుకోవలసి వస్తూ వుంది. అభివృద్ధిని గురించి అమూర్తంగా కాకుండ భారతదేశం వంటి దేశంలో దాని స్వభావం ఏ విధంగా ఉంటుందని ఆలోచించవలసిన అవసరం ఉంది. 'అభివృద్ధి' దానంతటదే అందరికీ చెందిపోతుందని అనుకోకుండ ఒకరి సేద్యపునీరు మరొకరికి ముంపునీరు అవుతుందనీ, ఒకరికి ఉద్యోగం ఇచ్చే భారీ ఫ్యాక్టరీ మరొకరిని నిర్వాసితులను చేస్తుందనీ, ఒక్కరికి అడవి కలప అయితే మరొకరికి అది ఎడారి అవుతుందనీ అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది.

ప్రస్తుత ప్రపంచ చరిత్ర పరిస్థితులలో భారతదేశంలో 'అభివృద్ధి' అనేది ఏ రకమయిన వెలుగు వెనక ఎంతటి నల్లటినీడలను దాచుకుందో వివరించే వ్యాసం ఇది. ఆ వెలుగు మరింతగా ఎందుకు విస్తరించలేకుండా వుందో విశ్లేషించే వ్యాసం ఇది. వెల : 5 రూపాయలు

(మే, 1990)



## కఠోర షడ్జమాలు

వసంత కన్నబిరాన్

మనకు బాగా అలవాటయిపోయిన అణచివేతను ఒకరు వేలెత్తి చూపితే తప్ప అర్థంకాదు. అంతవరకు అది ప్రకృతి సహజమైన విషయంగా కనిపిస్తుంది. ఆ అణచివేతను తమ జీవితంలో అనుభవించిన వాళ్ళు అది ఎంత మాత్రం ప్రకృతి సిద్ధం కాదనీ మానవ కల్పితమనీ తాము తెలుసుకొని మనకు తెలియ జెప్పినప్పుడే అర్థం అవుతుంది.

మన భాష, మన నుడికారం, సామెతలు, ఆచారాలు, అలవాట్లు, అన్నింటిలోనూ స్త్రీల పట్ల వివక్ష, న్యూనతా భావం అంతర్లీనంగా ఉన్నాయని చూపించారు వసంత కన్నబిరాన్. మన చుట్టూ రోజూ జరిగే సంఘటనలను, వాటి పట్ల సమాజంలో వచ్చే స్పందనను, ఉదాహరణలుగా తీసుకొని మన సంస్కృతిలో మగపెత్తనం ఎంత బలంగా వేళ్ళూనిపోయిందో చూపించారు. ప్రేమ నుండి లైంగిక అత్యాచారం దాకా అన్ని విషయాలలోనూ మన సంస్కృతిలో 'సహజమయిన' భావాలుగా చెలామణి అయ్యేవి స్త్రీకి తనదయిన స్వతంత్ర వ్యక్తిత్వాన్ని నిరాకరించాయని ఫెమినిస్టు దృక్పథం నుంచి సోదాహరణంగా వివరించారు. 'ఆంధ్రజ్యోతి' దినపత్రికలో ధారావాహికంగా ప్రచురితమయిన వ్యాసాల సంకలనం ఈ పుస్తకం.

వెల : 20 రూపాయలు

(1990)




## పతంజలి బాష్యం

కె. ఎన్. వై. పతంజలి


మనదేశ రాజకీయాలు గత అయిదారేళ్ళుగా చాలా వేగంగా పతనం దిశలో ప్రయాణిస్తున్నాయి. రాజకీయాలలో అబద్ధం, అన్యాయం, హింస, దౌర్జన్యం కొత్తవి కావు గానీ ఈ మధ్యకాలంలో కనిపించినంత ప్రస్ఫుటంగా గతంలో ఎన్నడూ బయటకురాలేదు.

ప్రజా ఉద్యమాల మీద అణచివేత కూడ ఈ మధ్య అత్యంత పాశవిక రూపం తీసుకుంది. 'పోలీసు రాజ్యం' అన్నమాట కమ్యూనిస్టుల పదకోశం నుండి సామాన్య ప్రజల పదకోశం లోనికి ప్రవేశించింది.

వీటికితోడు బలహీనులపైన అమలయ్యే సామాజిక హింసకూడ దినదినం పెరుగుతూ వుంది. మరింత అమానుష రూపాలు తీసుకుంటూ ఉంది.

వికృతమయిన ఈ మార్పును వ్యంగ్యంగా వ్యాఖ్యానిస్తూ రచయిత 'ఉదయం' దినపత్రికలో రాసిన చురకల సంకలనం ఇది. మన చుట్టూ ఉన్న రాజకీయ సామాజిక వాతావరణానికి దర్పణం ఈ సంకలనం.

వెల : 10 రూపాయలు
(జులై, 1989)




# సృజన సంపాదకీయాలు


వరవరరావు

మనదేశ రాజకీయాలు 1960-70 దశకం మధ్య భాగం నుండి మలుపు తిరిగాయనేది పరిశీలకులంతా ఒప్పుకునే సత్యం. సాహిత్యంలో కొత్తదనం, పాలక రాజకీయాలలో సంక్షోభం, ప్రజారాజకీయాల పునరుజ్జీవనం, పాత భ్రమల పతనం, కొత్త ఆశల చిగురింపు, ఆనాటి నుండీ ప్రారంభమయ్యాయి. ప్రత్యేకించి ఆంధ్రరాష్ట్ర సాహిత్యరంగంలో వివిధ రూపాల రెబెల్ కవిత్వంతో ప్రారంభమయి, శ్రీకాకుళ గిరిజన పోరాటం ఫలితంగా విప్లవసాహిత్య వరవడికి ఈ మార్పు బాటవేసింది. విప్లవ సాహిత్యం అమూర్తమయిన సాహిత్య జీవనానికి పరిమితంకాక ప్రజాపోరాటాలతో మమేకమైన కారణంగా అవి ప్రజాపోరాటాల ఒడిదుడుకులన్నింటినీ తానూ చవిచూసింది. ప్రజాపోరాటాల పట్ల పాలక రాజకీయాలు స్పందించిన తీరునూ చవిచూసింది.

ఈ దశను మొత్తంగా 'సృజన' ప్రతిబింబించినంత సమగ్రంగా వేరే ఏ పత్రికా ప్రతిబింబించదు. అందులోను సృజనకు నెలనెలా వరవరరావు రాసిన సంపాదకీయాలు ఈ కల్లోలకాలానికి ఒక రన్నింగ్ కామెంటరీ.

వెల : 40 రూపాయలు

(జనవరి, 1990)




## అభివృద్ధి వెలుగునీడలు


**ఆర్. ఎస్. రావు**

'అభివృద్ధి' అనే దానిని ప్రశ్నించడం మనం ఇప్పటిదాకా నేర్చుకోలేదు. ప్రాజెక్టులు, ఫ్యాక్టరీలు, రసాయనిక ఎరువులు, కార్లు, ఇవన్నీ 'అభివృద్ధి'ని సూచిస్తాయని అనుకుంటూ వచ్చాము. అది 'దేశ' అభివృద్ధి అనీ దేశంలో అందరికీ చెందుతుందనీ అనుకుంటూ వచ్చాము. కొన్నాళ్ళు ఈ అభివృద్ధి ఇట్లాగే కొనసాగితే కొన్నాళ్ళకు మనమూ అమెరికా రష్యా దేశాలంత అభివృద్ధి చెందిపోతామనీ అప్పుడు అంతా సుఖంగా ఉంటారనీ అనుకున్నాం.

నలభై ఏళ్ళ 'అభివృద్ధి' తరువాత ఇవ్వాళ ఈ అభిప్రాయాలను ప్రశ్నించుకోవలసి వస్తూ వుంది. అభివృద్ధిని గురించి అమూర్తంగా కాకుండ భారతదేశం వంటి దేశంలో దాని స్వభావం ఏ విధంగా ఉంటుందని ఆలోచించవలసిన అవసరం ఉంది. 'అభివృద్ధి' దానంతటదే అందరికీ చెందిపోతుందని అనుకోకుండ ఒకరి సేద్యపునీరు మరొకరికి ముంపునీరు అవుతుందనీ, ఒకరికి ఉద్యోగం ఇచ్చే భారీ ఫ్యాక్టరీ మరొకరిని నిర్వాసితులను చేస్తుందనీ, ఒక్కరికి అడవి కలప అయితే మరొకరికి అది ఎడారి అవుతుందనీ అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది.

ప్రస్తుత ప్రపంచ చరిత్ర పరిస్థితులలో భారతదేశంలో 'అభివృద్ధి' అనేది ఏ రకమయిన వెలుగు వెనక ఎంతటి నల్లటినీడలను దాచుకుందో వివరించే వ్యాసం ఇది. ఆ వెలుగు మరింతగా ఎందుకు విస్తరించలేకుండా వుందో విశ్లేషించే వ్యాసం ఇది. వెల : 5 రూపాయలు

(మే, 1990)




## కఠోర షడ్జమాలు

వసంత కన్నబిరాన్

మనకు బాగా అలవాటయిపోయిన అణచివేతను ఒకరు వేలెత్తి చూపితే తప్ప అర్థంకాదు. అంతవరకు అది ప్రకృతి సహజమైన విషయంగా కనిపిస్తుంది. ఆ అణచివేతను తమ జీవితంలో అనుభవించిన వాళ్ళు అది ఎంత మాత్రం ప్రకృతి సిద్ధం కాదనీ మానవ కల్పితమనీ తాము తెలుసుకొని మనకు తెలియ జెప్పినప్పుడే అర్థం అవుతుంది.

మన భాష, మన నుడికారం, సామెతలు, ఆచారాలు, అలవాట్లు, అన్నింటిలోనూ స్త్రీల పట్ల వివక్ష, న్యూనతా భావం అంతర్లీనంగా ఉన్నాయని చూపించారు వసంత కన్నబిరాన్. మన చుట్టూ రోజూ జరిగే సంఘటనలను, వాటి పట్ల సమాజంలో వచ్చే స్పందనను, ఉదాహరణలుగా తీసుకొని మన సంస్కృతిలో మగపెత్తనం ఎంత బలంగా వేళ్ళూనిపోయిందో చూపించారు. ప్రేమ నుండి లైంగిక అత్యాచారం దాకా అన్ని విషయాలలోనూ మన సంస్కృతిలో 'సహజమయిన' భావాలుగా చెలామణి అయ్యేవి స్త్రీకి తనదయిన స్వతంత్ర వ్యక్తిత్వాన్ని నిరాకరించాయని ఫెమినిస్టు దృక్పథం నుంచి సోదాహరణంగా వివరించారు. 'ఆంధ్రజ్యోతి' దినపత్రికలో ధారావాహికంగా ప్రచురితమయిన వ్యాసాల సంకలనం ఈ పుస్తకం.

వెల : 20 రూపాయలు

(1990)

అచ్చులో....

**కత్తుల వంతెనలు**
(మతతత్వ పరిశీలన)
ఎడిటర్ - హరిపురుషోత్తమరావు

**ఇలా మిగిలేం**
(కమ్యూనిస్ట్ ఉద్యమ వైఫల్యంలో
ఒక అంశంపై పరిశీలన
రచన - చలసాని ప్రసాదరావు

త్వరలో.... ఆఫ్రికన్ మహాకావ్యం....సాయుధాశరాల సాక్షాత్కారం

**మటిగిరి**

రచన : గూగివాథియోంగ్ - అనువాదం - సహవాసి


| మా సోల్ డిస్ట్రిబ్యూటర్స్ : | ప్రతులు దొరుకు చోటు : | |
|---|---|---|
| నవోదయ బుక్ హౌస్ | నవయుగ | ప్రగతి బుక్ హౌస్ |
| 3-3-865, ఆర్యసమాజ్ | 4.5-317 | గాంధీ కో-ఆపరేటివ్ |
| ఎదురు సందు | సుల్తాన్ బజార్ | బ్యాంక్ ఎదురుగా |
| కాచిగూడ | హైదరాబాద్ | మ్యూజియం రోడ్ |
| హైదరాబాద్-500 027 | 500 195 | విజయవాడ |


**Book Post - Printed Matter**

To ______________________

______________________

______________________

______________________